ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -20 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 2 మే 2025




## శ్రామికులందరికీ 30 లక్షల వరకు
# ఉచిత ప్రమాద బీమా

**మేడే సందర్భంగా శ్రామికులతో పవన్ ముఖాముఖి**

**కూలీలను ఇకపై**

**'ఉపాధి శ్రామికులు'గా పిలవాలి**

**పని ప్రదేశంలో మరణిస్తే పరిహారం రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నామని ప్రకటన**



అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:–
దేశ నిర్మాణంలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, వారు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని మిగతాది 2లో...

## పారిశ్రామికీకరణతోనే
# రాష్ట్రాభివృద్ధి..!

**50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

- ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం
- ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలి
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్లగ్ అండ్ ప్లే విధానం
- పరిశ్రమల స్థాపనకు ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి
- దరఖాస్తులు పరిశీలించి జూన్‌లో కొత్త పింఛన్లు
- రైతులకు మూడు విడతల్లో రూ.20 వేలు సాయం
- 'తల్లికి వందనం' కింద ప్రతి బిడ్డకూ రూ.15 వేలు
- రాష్ట్రంలో 35 లక్షల బంగారు కుటుంబాల ఎంపిక
- ఆదుకోవడానికి మార్గదర్శులు ముందుకు రావాలి
- ఆత్మకూరు ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు పిలుపు



2లో



## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం..
# ఎవరినీ వదిలిపెట్టదు

**అమిత్ షా హెచ్చరిక**

**ఉగ్రవాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక**

**పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య**

**ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ**

# ఇదీ ఓ గెలుపేనా?

## టీడీపీ ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో ధ్వజం

**రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోందని వ్యాఖ్య**

**స్థానిక ఎన్నికల్లో బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడ్డారని ఆరోపణ**

**కుప్పం, పిఠాపురం, మార్కాపురం, గాండ్లపెంట ఘటనల ప్రస్తావన**

**కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా**

అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:–
రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది రాక్షస పాలన అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం, మార్కాపురం, కదిరి



(గాండ్లపెంట), కుప్పం (రామకుప్పం) నియోజకవర్గాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఆయన చర్చించారు.మిగతాది 2లో...

## మోదీ గారూ... ఈసారైనా
# అమరావతి కట్టేనా?
## లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల



**గత హామీల గుర్తుగా అమరావతి మట్టిని ప్రధానికి పంపుతున్నట్లు వెల్లడి**

**రాజధాని నిర్మాణానికి రూ.1.5 లక్షల కోట్లు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్**

**ఢిల్లీని మించిన రాజధాని కడతామని లిఖిత హామీ కోరిన షర్మిల**

2లో

## సృజనాత్మకత,సంస్కృతిని..
# చాటిచెప్పుదాం..!

**వేవ్స్ సమ్మిట్ ప్రారంభించిన ప్రధాని మోదీ**

- ముంబయి వేదికగా నాలుగు రోజుల సదస్సు
- జియో వరల్డ్ కన్వెన్షన్ ప్రతిష్టాత్మక కార్యక్రమం
- వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు
- ఎద్ద ఎత్తున హాజరైన సినీరంగ ప్రముఖులు



ముంబయి, మే 01 రిపబ్లిక్ న్యూస్:–
వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్. వేవ్స్ ముంబయి వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ మీడియా పవర్ హౌస్ గా భారత దేశాన్ని సమున్నతంగా నిలిపేందుకు భారత ప్రభుత్వం 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్తో ఈ వేవ్స్ సమ్మిట్ నిర్వహిస్తోంది..మిగతాది 2లో...



# కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిశీలించండి

- ఆర్టీసీలో సమ్మె పోటు రాష్ట్రానికే నష్టం
- సమ్మె విషయంలో చర్చిద్దాం.. చేయగలిగింది చేస్తాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదు.. అందరూ సహకరించాలి
- 15 నెలలుగా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాం
- పథకాలు, వాటి అమల్లో తెలంగాణ నం.1గా నిలిచింది
- కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్

2లో



# ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా!

**ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తా**

**డీజీ హోదా ఉన్న అధికారుల పేర్లతో జాబితా పంపిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఆ జాబితా నుంచి అంజనీకుమార్, హరీశ్‌కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేర్ల ఎంపిక**

**హరీశ్‌కుమార్ గుప్తాను పూర్తిస్థాయి డీజీపీగా నియమించిన ప్రభుత్వం**

2లో

# శ్రామికులందరికీ 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా

**(మొదటి పేజీ తరువాయి)**
ఆయన శ్రామికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఇకపై కార్మికులను 'కూలీలు' అని కాకుండా 'ఉపాధి శ్రామికులు' అని గౌరవంగా సంబోధించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికే అత్యధిక గౌరవం దక్కాలని అన్నారు. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' అనేది చాలా ముఖ్యమని, కండలు కరిగించి పనిచేసే శ్రామికులు లేకపోతే దేశంలో ఎలాంటి ప్రగతి ఉండదని చెప్పారు. తాము ఓట్ల కోసం కాకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామని, మూగజీవాల దాహార్తిని తీర్చడానికి కూడా పంచాయతీరాజ్ శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు.

ఇందులో భాగంగా, పని ప్రదేశంలో ప్రమాదవశాత్తూ మరణించిన ఉపాధి శ్రామికుడి కుటుంబానికి అందించే పరిహారాన్ని రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, ఉపాధి శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల వేళల్లో మార్పులు సూచించారు. పనులను ఉదయం 11 గంటలలోపే ముగించాలని, అవసరమైతే సాయంత్రం 4 గంటల తర్వాత తిరిగి ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి శ్రామికుల కోసం ఏఎన్ఎంల సేవలు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులు కీలకమని పేర్కొంటూ, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 10,669 కోట్లు ఖర్చు చేసినట్లు పవన్ వివరించారు. ఇందులో వేతనాలకే రూ. 6,190 కోట్లు కేటాయించామని, మిగిలిన నిధులతో 'పల్లె పండుగ'లో భాగంగా 21,564 గోకులాలు, 13,500 పశువుల తాగునీటి తొట్టెలు, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 36 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం వంటి పనులు చేపట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులన్నీ శ్రామికుల శ్రమ వల్లే సాధ్యమయ్యాయని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తమ ప్రభుత్వానికి ఉపాధి శ్రామికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, పనిచేసే వారికి అండగా నిలుస్తామని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

# మోదీ గారూ... ఈసారైనా అమరావతి కట్టేనా? లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల

అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:–
విభజన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, విభజన హామీల అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, అమరావతి మట్టిని ప్రధానికి బహుమతిగా పంపుతున్నట్లు ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు."ప్రధాని నరేంద్ర మోదీ గారూ, ఈసారైనా అమరావతి నిర్మాణం జరుగుతుందా? లేక మళ్లీ మట్టి మాత్రమేనా?" అంటూ షర్మిల సూటిగా ప్రశ్నించారు. పదేళ్ల క్రితం శంకుస్థాపన పేరుతో మట్టి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో కొట్టారని, ఆశలపై నీళ్లు చల్లి వెళ్లారని ఆమె ఆరోపించారు. ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపన పేరుతో వస్తున్న మోదీకి, గత హామీలను గుర్తు చేయడానికే ఈ అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నామని షర్మిల తెలిపారు. ఈ మట్టిని చూసిన ప్రతిసారీ 2015 నాటి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని, పదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవు పలికారు.ప్రధాని మోదీ అమరావతి గడ్డపై అడుగుపెట్టే ముందు, ఇక్కడి మట్టి సాక్షిగా ప్రమాణం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. మరోసారి ఆంధ్రులను మోసం చేయబోనని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేసిన షర్మిల, ఆ బాధ్యతకు కట్టుబడి ఉంటానని, ఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తానని ప్రధాని లిఖితపూర్వకంగా సంతకం చేసి ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర ప్రజలకు అప్పుల భారం వద్దని, రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రూ. 1.50 లక్షల కోట్లను మూడేళ్ల కాలంలో విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్వయంగా ప్రకటన చేయాలని కోరారు. అదేవిధంగా, అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. గడిచిన పదేళ్లుగా అమలుకు నోచుకోని ఇతర విభజన హామీల అమలుపై కూడా ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు.

# వేసవి నీటి ఎద్దడి సవాళ్లను ప్రణాళికాబద్ధంగా అధిగమిద్దాం

**ఆర్.డబ్ల్యూ.ఎస్. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్**



అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:–
గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో ఎదురయ్యే తాగు నీటి సరఫరా సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి స్థాయి సంసిద్ధతతో ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీటి సంరక్షణ పట్ల ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని చెప్పారు. తాగు నీటి సరఫరాపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక వాటర్ వార్ రూమ్ లు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోజువారీ నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడిపై గురువారం మంగళగిరిలో ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.
శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఒక్క చుక్క వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. వర్షపునీటి సేకరణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి. ఇంటింటికీ, కమ్యూనిటి భవనాలకు వర్షపు నీటి హార్వెస్టింగ్ పద్ధతులు ఏర్పాటు చేయాలి. తాగు నీటి అవసరాల కోసం, భవిష్యత్తు తరాల కోసం నీటి నిల్వను పెంచేలా చర్యలు తీసుకోవాలి. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి గ్రామంలో ఫిల్టర్ బెడ్లను పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేసి శుద్ధమైన నీటిని ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలి. ఆర్వో ప్లాంట్లు సక్రమంగా పని చేస్తున్నాయా.? లేదా అనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించాలి. వాటర్ టెస్టింగ్ ల్యాబ్స్ ద్వారా నీటి నమూనాలను పరీక్షించి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలి. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కాకుండా చూడాలి. పారదర్శకతతో కూడిన ప్రణాళికలు అమలు చేయాలి. నీటి పరిరక్షణపై పాఠశాల, కాలేజీ విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించి ప్రచారం చేయాలి. ప్రకృతి నుంచి వచ్చే ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకునే ఏర్పాటు చేయాలి. వేసవిలో విద్యార్థులకు, యువతకు నీటి సంరక్షణలో అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేసే విధంగా మన ప్రణాళికలు ఉండాలి. వారికి వేసవి ఇంటర్న్ షిప్ ద్వారా గౌరవ వేతనాలు, సర్టిఫికెట్లు ఇచ్చి ప్రోత్సహించాలి నీటి సంరక్షణ, నీటి వనరుల పర్యవేక్షణ తాగునీటి సమస్యలను ఎదుర్కొనే ప్రక్రియలో వీరి సహకారం తీసుకుందాం.
వేసవిలో నీటి ఎద్దడి నుంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైతే నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలి. గ్రామ గ్రామానికి ప్రత్యేకమైన సమగ్ర తాగునీటి ప్రణాళిక రూపొందించాలి" అన్నారు.

# పారిశ్రామికీకరణతోనే రాష్ట్రాభివృద్ధి..!

నెల్లూరు, **మే 01 రిపబ్లిక్ న్యూస్:-**
కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. వారిని దృష్టిలో పెట్టుకొనే రూ.వేల కోట్ల ఆదాయం వదులుకొని ఇసుకను ఉచితం చేశామని తెలిపారు. రైతులు, పేదలు, కార్మికుల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, పార్టీ జెండాలోని గుర్తులు కూడా వారినే సూచిస్తాయని వివరించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో గురువారం ఆయన పర్యటించారు. 'పేదల సేవలో ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా నెల్లూరుపాలెం గిరిజన కాలనీలో సామాజిక పింఛన్లను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అక్కడి గిరిజనులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.
అనంతరం నారంపేట వద్ద ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించారు. అక్కడినుంచే రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 11 ఎంఎస్ఎంఈ పార్కులకు ప్రారంభోత్సవాలతోపాటు మరో 39 పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సాక్షిగా ఒక మార్గదర్శిని, ఒక బంగారు కుటుంబాన్ని అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ, ముందుగా కార్మిక లోకానికి 'మే డే' శుభాకాంక్షలు తెలిపారు. 'రాష్ట్రంలో 88శాతం మంది అసంఘటిత కార్మికులు ఉన్నారు. వారిలో 67శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వచ్చేదారిలో భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడాను. వీరందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది' అని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఇసుక దొరక్క కార్మికులు ఉపాధి కోల్పోయారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి ఆదాయం కంటే కార్మికుల సంక్షేమమే ముఖ్యమని, అందుకే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చామని స్పష్టం చేశారు. కార్మికుల కోసం గుంటూరు, శ్రీసిటీల్లో 100 పడకల ఆసుపత్రి, కర్నూలులో 30 పడకల ఆసుపత్రులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా ఏం చెప్పారంటే..

175 నియోజకవర్గాల్లోనూ...

పారిశ్రామికీకరణతోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం. అందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్క నారంపేట పార్కులోనే రూ.250కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయి. తద్వారా 2,500 మంది ఉపాధి లభిస్తుంది. మొత్తం 20లక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో సాగుతున్నాం. ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. భవిష్యత్ ఏఐ రంగానిది. టాటా సంస్థ సహకారంతో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం ప్రాంతాల్లో డేటా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. యువత ఆలోచనల్లో మార్పు రావాలి. పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్లగ్ అండ్ ప్లే విధానం తీసుకొస్తున్నాం. ఇక్కడ షెడ్లు, విద్యుత్, నీటి వసతి కల్పిస్తాం. మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే గైడ్ చేస్తుంది. ఆసక్తి ఉన్నవారు నేరుగా వచ్చి పరిశ్రమ స్థాపించుకోవచ్చు. పరిశ్రమల స్థాపనకు స్థానిక ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి. అప్పుడే ప్రజలు మళ్లీ ఓట్లు వేస్తారు. రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే మా లక్ష్యం. రైతులే వారి భూములను ఇండస్ట్రియల్ పార్కులుగా మార్చుకోవచ్చు. పదెకరాల్లోపు అయితే నానో పార్కు, 10-100 ఎకరాల్లోపు అయితే ఎంఎసఎంఈ పార్కు, 100 ఎకరాలపైన అయితే మేజర్ పార్కు ఏర్పాటు చేసుకోవచ్చు. అందుకు అవసరమైన అన్ని సహకారాలతో పాటు నిధులు కూడా అందిస్తాం. తద్వారా వచ్చే ఆదాయాన్ని మాత్రం రైతులే తీసుకోవచ్చు. అభివృద్ధిని సహించలేని వ్యక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఏ రాష్ట్రంలోనూ లేనంతగా 84లక్షల పింఛన్లు ఇస్తున్నాం.
ఏటా రూ.33,100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతిపక్షాలైనా సరే ఇది నిజం కాదని చెబుతాయా..? సవాల్ విసురుతున్నా. జూన్ నుంచి కొత్త పింఛన్లు ఇస్తాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. రైతులకు కేంద్రం ఏటా మూడు విడతల్లో రూ.6 వేలు ఇస్తోంది. మేము మిగిలిన రూ.14 వేలను మూడు విడతల్లో అందిస్తాం. తల్లికి వందనం మీద అపోహలొద్దు. ప్రతీ బిడ్డకూ రూ.15వేల చొప్పున తల్లులకు అందిస్తాం. కోత ఉండదు. మెగా డీఎస్సీ పూర్తిచేసి బడులు తెరిచేలోపు టీచర్ల భర్తీ పూర్తి చేస్తాం.

# ఇదీ ఓ గెలుపేనా?

**(మొదటి పేజీ తరువాయి)**
ఇటీవల జరిగిన కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని జగన్ ఆరోపించారు. మెజారిటీ స్థానాలు వైఎస్సార్సీపీ గెలుచుకున్నా, అధికార దుర్వినియోగం, బెదిరింపులు, డబ్బు ప్రలోభాలతో టీడీపీ పదవులను కైవసం చేసుకుందని విమర్శించారు. "సత్యసాయి జిల్లా గాండ్లపెంటలో ఏడు ఎంపీటీసీలకు ఆరు వైసీపీ గెలిస్తే, బెదిరించి ఎంపీపీ పదవి లాక్కున్నారు. మార్కాపురంలో 15కు 15 మనమే గెలిచినా, సూట్‌కేసు రాజకీయాలతో ప్రలోభపెట్టారు. పిఠాపురం మున్సిపాలిటీలో 30 మందికి 26 మంది మన కౌన్సిలర్లే అయినా, వారిని భయభ్రాంతులకు గురిచేశారు" అని జగన్ ఉదహరించారు.
ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. "కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులకు 19 వైసీపీ గెలిస్తే, మా కౌన్సిలర్లను బెదిరించి, రూ. 50 లక్షలిచ్చి లాక్కుని ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇలా చేస్తే ఎలా? బెదిరింపులు, ప్రలోభాలతో గెలిచారు... ఇది గెలుపా?" అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను సైతం టీడీపీ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఇంతటి ప్రతికూలతలోనూ నిలిచిన కార్యకర్తల ధైర్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు.
గతంలో కొన్ని కారణాల వల్ల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరించిన జగన్, రాబోయే 'జగన్ 2.0'లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ దుర్మార్గపు పాలనకు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# సృజనాత్మకత,సంస్కృతిని.. చాటిచెపుదాం..!




**(మొదటి పేజీ తరువాయి)**నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం. గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అని వివరించారు. వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి చేరుకుందని స్పష్టం చేశారు. వేవ్స్ సమ్మిట్ 2025 (కనెక్టింగ్ క్రియేటర్స్,**హాజరైన సినీ ప్రముఖులు..** ఈ సమ్మిట్ లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, రణ్ బీర్ కపూర్, దీపికా పదుకొనే. ప్రియాంక చోప్రా, రజనీ కాంత్, చిరంజీవి, మోహన్ లాల్. హేమమాలిని, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి తదితరుల హాజరయ్యారు. కాగా, 'కనెక్టింగ్ క్రియేటర్స్. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నాలుగు రోజుల పాటు కొనసా గనుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఇందులో మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమల కి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.కనెక్టింగ్ కంట్రీస్) తో 100 కి పైగా దేశాల నుంచి కళాకా రులు, సృష్టికర్తలు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలను ఒకే గొడుగు కిందకు వచ్చారని అన్నారు.. ఈ సమ్మిట్ సృజనాత్మ కత కేంద్రంగా అభివర్ణించారు

# ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా!

అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:–



ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తాను పూర్తిస్థాయిలో పోలీస్ బాస్‌గా నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఢిల్లీలో బుధవారం యూపీఎస్సీ ప్రతినిధి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, రాష్ట్ర సీఎస్ కె. విజయానంద్‌తో కూడిన ప్యానల్ డీజీపీ ఎంపిక విషయమై భేటీ అయింది. డీజీ హోదా ఉన్న అధికారుల పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం పంపిన జాబితా నుంచి అంజనీకుమార్, హరీశ్‌కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేర్లను ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వీరిలో నుంచి ఒకరిని డీజీపీగా నియమించవచ్చు. కాగా, ఈ ఏడాది ప్రారంభంలో హరీశ్‌కుమార్ గుప్తాను ప్రభుత్వం ఇన్‌చార్జి డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే. ఆయన పనితీరు సంతృప్తికరంగా ఉండడంతో ఆయననే పూర్తిస్థాయి డీజీపీగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. నియామక ఉత్తర్వులు జారీ చేసిన రోజు నుంచి రిటైర్‌మెంట్ వయసుతో సంబంధం లేకుండా రెండేళ్లపాటు హరీశ్‌కుమార్ గుప్తా ఈ పదవిలో కొనసాగుతారు.

# కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిశీలించండి

● **కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్**

హైదరాబాద్, **మే 01 రిపబ్లిక్ న్యూస్:-** రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరని, ఎవరైనా ఆపాలనుకుంటే వారి కళ్లు, కాళ్లు కాలిపోతాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ అని, తెలంగాణ మోడల్‌నే కేంద్ర ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. త్వరలో రాబోయే గిగ్ వర్కర్స్ పాలసీ కూడా దేశానికి రోల్ మోడల్ అవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, గిగ్ వర్కర్స్ పాలసీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, శాంతి భద్రతలను కాపాడడంలో, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో, నిరుద్యోగసమస్యను పరిష్కరించడంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. గురువారం కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన 'మే' డే వేడుకలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీలో మళ్లీ సమ్మె అని చర్చలు చేస్తున్నారని, రాజకీయ నేపథ్యంలో ఎవరైనా సమ్మెకు ప్రోత్సహిస్తే మొత్తం సంస్థే దెబ్బతినే పరిస్థితి ఉంటుందని, సమ్మె పోటు రాష్ట్రానికే నష్టమన్నారు. ఈ సందర్భంగా పంతాలకు, పట్టింపులకు వెళ్లకుండా చర్చిద్దామని, చేయగలిగింది చేస్తామని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న ప్రభుత్వంలో సమ్మెల పేరుతో, ఇతర కారణాలతో.. తప్పు జరిగితే మళ్లీ పునరుద్ధరించడానికి అవకాశాలు లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం బాగోలేదని, అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.18,500 కోట్లు ఆదాయం వస్తుందని, వీటిలో రూ.6,500 కోట్లు అప్పులకు చెల్లిస్తున్నామని, రూ.6వేల కోట్లు జీతభత్యాలు, పింఛన్‌లకు ఇస్తున్నామని, ఇవి పోను మిగిలేది రూ.5,500 కోట్లేనని చెప్పారు. ఇందులోనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కనీసం నెలకు రూ.22,500 కోట్లు ఉంటే ప్రాథమిక అవసరాలు తీర్చుకోగలుగుతామన్నారు. కానీ రూ.12వేల కోట్ల ఆదాయం తక్కువ ఉందన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, అధికారులను కార్మికుల సంఘాల ముందు కూర్చోపెడతానని.. ఏది ఆపమంటారో, ఏది ఖర్చు చేయమంటారో చెప్పండన్నారు. ఈ విషయంలో ఒక అడ్వైజరీ బోర్డు పెట్టుకుని, సూచనలు చేయాలన్నారు. అణా పైసా కూడా తాను ఇంటికి తీసుకెళ్లడంలేదని, ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడబోనని చెప్పారు. గడిచిన పదేళ్లలో ఒకటో తారీఖున జీతం పడిందా అని ప్రశ్నించారు, కానీ ప్రజాప్రభుత్వంలో మొదటి తేదీనే జీతం ఇస్తున్నామన్నారు.

# AICCTU ఆధ్వర్యంలో మే డే

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 1 రిపబ్లిక్ న్యూస్**

కాకినాడ జిల్లా యు. కొత్తపల్లి మండలం యండపల్లి, జొన్నలగరువు గ్రామాలలో మేడే సందర్భంగా AICCTU జెండాలను "ఐప్వా" జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ శీలం అప్పలరాజు, కాశి ఏసురత్నం లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానుద్దేశించి మహిళా సంఘం (ఐప్వా) జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ శీలం అప్పలరాజు మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పనికోసం, వారి హక్కుల కోసం చేసిన పోరాట త్యాగాలను కొనియాడారు. మహిళలకు రక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా పని ప్రాంతాలలో మహిళా కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, కార్మిక హక్కులను తిరిగి సాధించుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా మళ్ళీ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర నాయకులు గొడుగు సత్యనారాయణ, యండపల్లి %-%2 యమ్.పి.టి.సి బర్రె రవి, కొల్లా వేణుగోపాల్ మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాల ద్వారా



సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో బి.జె.పి %-% మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, ఈ కోడ్లు అమలు వలన కార్మికులు తమ హక్కులను పూర్తిగా కోల్పోతారని, అందువలన ఈ కోడ్ల అమలకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు ఉద్యమించాలన్నారు. దేశ ప్రజలకు ఇళ్ళు, పని కల్పించవలసిన పాలక ప్రభుత్వాలు వారికి పని లేకుండా చేస్తున్నాయని ఫలితంగా ప్రజలకు కొనుగోలు శక్తి లేకుండా పోయిందని, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో నిధులు కోత కారణంగా గ్రామీణ ప్రాంతాలలో కార్మికులకు పనులు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంత పేదలకు కూడ వర్తింప చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, గత బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న కార్మిక %-% రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కార్మిక %-% రైతు సంఘాలు ఈ నెల 20 న జరుప తలపెట్టిన "అఖిల భారత సమ్మె"లో అన్ని రంగాల కార్మికులు, రైతులు, మహిళలు, సంఘటిత, అసంఘటిత కార్మికులు, విద్యార్థి , యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ, ఉపాధి హామీ పథకం, ఆటో, మోటర్ ఫీల్డ్ కార్మికులు రాజేశ్వరి, రాజేష్, బి.నాగు, లోవరాజు, అప్పారావు, శ్రీను, జి. రాము, జగదీష్, కె.సత్తిబాబు, ఏసుబాబు, పోతురాజు, కె. లోవరాజు, వినోద్, చంటి, మధు, ప్రజన్న, బన్ను, మహాలక్ష్మి, వీరబాబు, సోమరాజు, సుభద్ర, సత్యవతి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠం లో కర్ణాటక మాజీ: సియం



**మంత్రాలయం మే 1(రిపబ్లిక్ న్యూస్):-**కర్నూలు జిల్లాలో ప్రముఖ్య పుణ్యక్షేత్రం అయినటి వంటి మంత్రాలయం శ్రీ గురురాఘవేంద్ర స్వామి మఠం.శ్రీ మఠం నికి కర్ణాటక రాష్ట్ర మాజీ సియం యాడుయారప్ప విచ్చేశారు. ముందుగా మఠం అధికారులు శ్రీ పతి స్వామి, ఐపీ నరసింహ మూర్తి ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచలమ్మా ను దర్శించుకున్నారు. మూల బృందావన శ్రీ రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.శ్రీ మఠం పిఠాది పతి మాజీ సియం కు ఫలామంత్రా అక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు.ఎస్ఐ శివంజల్ ప్రత్యేక గట్టి బందోబస్తూ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మఠం అధికారులు పాల్గొన్నారు.

## పిఠాపురం కుల బహిష్కరణ పై సుప్రీమ్ కోర్టులో కేసు వేసినందుకు దాసరి చెన్నైకేశవులు గారిని అభినంధించిన కృస్తవ సంఘ నాయకులు



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 1 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ) :** చిత్తూర్ జిల్లా బంగారుపాల్యం మండలం, మహాసముద్రం గ్రామంలో జరిగిన, నవ భారత రాజ్యాంగ నిర్మాతా బోధిసత్వ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ మరియు జయంతి కార్యక్రమంలో పూల్గొనడానికి అతిధులుగా విచ్చేసిన, రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా(భీమారావు అంబేద్కర్ ) ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చిన్నకేశవులు గారి తో బాటు మాల ఉద్యోగుల సంగం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబాబు అశోక్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పంతగాని రమేష్ గారుల్ని ఆత్మీయ పూర్వకంగా కలిసిన ఎ. పి. ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి యోబు గారిని దాసరీ చిన్నకేశవులు తో పరిచయం చేస్తున్న రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (%డీ. ూ%)చిత్తూర్ జిల్లా అధ్యక్షులు పార్థ సారథి, వీరితో బాటు అంబేద్కర్ అభిమానులు ఇరువారం బాలు, కొత్తపల్లి దేవా, అశోకన్,చిత్తూర్ జిల్లా బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు సోమరాజులు దాసరి చెన్నైకెశవులు గారిని కలిసి పిఠాపురం లొ మాల వర్గం పై జరిగిన వివక్ష మీద సుప్రీమ్ కోర్టులో కేసు వేసినందుకు డాక్టర్ దాసరి చిన్నకేశవులు గారికి అభినందనలు తెలపడం జరిగింది!!!

# అమరావతి ప్రధానమంత్రి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన

**కాకినాడ ప్రతినిధి మే 1 పబ్లిక్ న్యూస్**

ప్రధానమంత్రి అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః శంకుస్థాపనకు విచ్చేయుచున్న నేపథ్యంలో కోనసీమ జిల్లా నుండి ఈ యొక్క కార్యక్రమానికి గాను సుమారుగా 2,800 మందిని 70 బస్సుల్లో తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారులతో సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి అమరావతి పర్యటన ఏర్పాట్ల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క నియోజకవర్గానికి 10 బస్సులు కేటాయించి ఏడు నియోజకవర్గాల నుండి 70 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. వీరు సంబంధిత శాసన సభ్యుల సమన్వయంతో స్వయం సహాయక సంఘాల సభ్యులు, వేతన కూలీలు, ఇతర రంగాల నుండి జనాభాను సమీకరించి మండలానికి రెండు మూడు బస్సులు చొప్పున ఏర్పాటు చేసి రెండో తేదీ ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరాలని ఆదేశించారు. ఈ యొక్క బస్సులలో త్రాగునీరు, బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని



డిఆర్ఓను ఆదేశించారు. ఒక్కొక్క బస్సులో భోజన ఏర్పాట్లకై ఒక్కొక్కరి చొప్పున ఈవోఆర్డీలు, ఉప తాసిల్దార్లు, ఆర్ఐలు, మున్సిపల్ సిబ్బందిని నియమించాలన్నారు. అదేవిధంగా ప్రతి బస్సులో ఏఎన్ఎం, పోలీస్ కానిస్టేబుల్ విధుల కొరకు నియమించాలన్నారు. జిల్లా రవాణా అధికారి రూట్ మ్యాప్ ను బస్సులను సిద్ధం చేస్తారని అదేవిధంగా బస్సుల డ్రైవర్లు, క్లీనర్లు చరవాణి నెంబర్లు కంట్రోల్ రూమ్ సిబ్బందికి తెలియజేయాలని ఆదేశించారు. ఉదయం 10 గంటలకు అల్పాహారాన్ని ఏలూరు సమీపంలో ఒక ప్రాంతంలో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన ప్యాకెట్లను విజయవాడ సమీపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ బస్సులు అమరావతికి మధ్యాహ్నం 1.30 గంటలకు విధిగా చేరుకోవాలన్నారు. లేని పక్షంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. తిరుగు ప్రయాణంలో బస్సు ఇన్చార్జులైన ఈవోఆర్డీలు ఉప తాసిల్దార్లు, మున్సిపల్ సిబ్బంది రాత్రి భోజనం ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయా ఖర్చులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయిలో అన్ని ప్రక్రియలు క్షుణ్ణంగా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా సందేహాలు సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ కి సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి, డిఆర్ఓ రాజకుమారి, డిఆర్డిఏ పిడి జయచంద్ర గాంధీ, డ్వామా పిడి మధుసూదన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ, డి ఎల్ డి వో రాజేశ్వరరావు, డిపిఓ శాంత లక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, డిసిహెచ్ఎస్ కార్తీక్, డి ఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గారావు దొర, ఎస్ డి సి కృష్ణమూర్తి ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం




**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 1 రిపబ్లిక్ న్యూస్:**తుని నియోజకవర్గం శాసన సభ్యురాలు యనమల దివ్య ఆదేశాల మేరకు తుని నియోజకవర్గం తొండంగి మండలం పెరుమళ్ళపురం పోర్ట్ సముద్రం సమీపంలో మత్స్యకారుల సేవలో థాంక్యూ సిఎం సర్. కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారి నాయకులు తుని నియోజవర్గ సీనియర్ నాయకులు లియనమల రాజేష్ ఈ కార్యక్రమంలో తొండంగి మండలం టీడీపీ అధ్యక్షులు చొక్కా అప్పారావు, కాకినాడ జిల్లా టీడీపీ మత్స్య కారుల అధ్యక్షులు కోడా వెంకటరమణ, మాజీ జడ్పీటీసి చొక్కా కాసిరావు, టీడీపీ సీనియర్ నాయకులు చొక్కా మహంకాలి, ముత్తి రమణ, సూరడా రాంబాబు, గంటా లక్ష్మణ్, యజ్జల రమణ, చొక్కా జగన్నాధం, చొక్కా మాణికుమార్, బెనుగు అప్పలరాజు, గంటా నాగేశ్వరావు, గారికిన లోవరాజు, తిత్తి ఏడుకొండలు, చొక్కా శివాజీ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

# జిల్లాలోని 2,37,828 పింఛనుదార్లకు రూ.103.70 కోట్ల రూపాయల పంపిణీ

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**కర్నూలు, ప్రతినిధి మే 01:-(రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద మే మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 828 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.70 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కర్నూలు మండలంలోని వెంకయ్యపల్లె గ్రామంలో మాసుంబీ, గౌరమ్మ లకు వితంతు పెన్షన్లు, షేక్ జిలేఖ బీ కి వృద్ధాప్య పెన్షన్, వేమన్న కు వికలాంగ పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా లబ్ధిదారు గౌరమ్మ కు తనకు సొంత ఇల్లు లేదని, ఇల్లు ఇప్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఆమె నుండి ఇంటికి సంబంధించిన



దరఖాస్తు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు... పెన్షన్లు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో మంచి ప్రవర్తనతో మెలగాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.. పెన్షన్ల పంపిణీ కి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని



ఆదేశించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే

## ఊరు వాడ రెపరెపలాడిన మేడే ఎర్రజెండా - కార్మిక హక్కుల కోసం పోరాటానికి సిద్ధమన్న కార్మిక వర్గం

**కాకినాడ మే 1 రిపబ్లిక్ న్యూస్:**

కాకినాడ నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటియు జెండాను ఎగరవేయడం జరిగింది. అందులో భాగంగా సిఐటియు జిల్లా కార్యాలయం నందు సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ అధ్యక్షతన మేడే జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషు బాబ్జి ఎగరవేశారు. అనంతరం శేషు బాబ్జి, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు నాయకులు వర్మ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఒక పండగ వాతావరణం లో జరుపుకునే ఏకైక రోజు మేడే అని అన్నారు. 139 మే డే ను కార్మికులు నేడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. కాకినాడ నగరంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఈరోజు జండా ఆవిష్కరణలు చేస్తున్నావని వాస్తవానికి ఈ మే డే యొక్క ప్రాధాన్యత అందరికీ తెలియాలని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మికులకు హక్కులుగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావాలని పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసుకుని రాష్ట్రాలకు అమలు చేసుకునే అధికారం కట్టబెట్టారని తెలియజేశారు. ఏ రంగంలోనూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. కనీస వేతనాల సవరణ చేసి 14 ఏళ్ళు పైబడి



అవుతుందని ప్రభుత్వాలు మారుతున్న గాని కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు నిర్ణయించే పని చేయడం లేదు ఇది చాలా దారుణం. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నవి. కార్మికుల వేతనాలు రోజురోజుకు దిగజారుతున్నవి. ఇటువంటి తరుణంలో 139 వ మేడే ను పురస్కరించుకుని ఈ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ, కనీస వేతనాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్స్ తో సమ్మెలోకి వెళ్తున్నామని ఈ సమ్మెను జయప్రదం చేయడానికి కార్మికులు కృషి చేయాలని కోరారు. నేడు నగరంలో మున్సిపల్ శానిటేషన్ వాహన డ్రైవర్స్ యూనియన్, జి జి హెచ్ శానిటేషన్ యూనియన్, జి జి హెచ్ మెస్ వర్కర్స్ యూనియన్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్, పోర్టు జట్టు వర్కర్లు, సర్వే ట్రాలీ వర్కర్లు, అర్బన్ హెల్త్ సెంటర్స్ సిబ్బంది, మున్సిపల్ వర్కర్లు, మున్సిపల్ క్లాప్ వాహన డ్రైవర్లు, మరియు అంగనవాడి, ఆశా వర్కర్లు నగరంలో పతాకావిష్కరణలు ఘనంగా నిర్వహించారని అన్నారు. అనంతరం సిఐటియు ఆఫీసు నుంచి మోటార్ సైకిల్స్ తో ర్యాలీగా ఇంద్ర పాలెం లాకులు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ మీదుగా మెయిన్ రోడ్డు లో దేవాలయం వీధి నుంచి సుందరయ్య భవనం వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు నాయకులు వర్మ, అప్పారావు, శ్రీనివాస్, అంగన్వాడి నాయకులు రమణమ్మ, జ్యోతి, రమ, ఆశా నాయకులు, సిహెచ్ వేణి, ఎం నాగలక్ష్మి, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, కృష్ణ, శ్రీను, అర్బన్ హెల్త్ సెంటర్స్ నాయకులు సత్యనారాయణ యుటిఎఫ్ నాయకులు రవి చక్రవర్తి, నగేష్, వరహాలు బాబు, రవి శ్రీనివాస్, కే ఎం ఎం ఆర్ ప్రసాద్, వర్మ, పోర్టు ఫ్యాబ్రికేషన్ యూనియన్ నాయకులు రాజేంద్రప్రసాద్, సూర్యనారాయణ, ఆఫీస్ కార్యదర్శి రాణి, అమృత, విద్యా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు వేములకొండ జోగారావుకు హెర్నియా ఆపరేషన్ పరామర్శించిన పలువురు టిడిపి నేతలు



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 1 రిపబ్లిక్ న్యూస్:**కాకినాడ జిల్లా జగ్గంపేట మే : స్థానిక సర్వీస్ రోడ్ లో గల సాయి హాస్పిటల్ లో జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావుకు బుధవారం హెర్నియా ఆపరేషన్ నిర్వహించారు. గురువారం తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, ముండ్రు ఎర్ర బాబు, అడబాల వెంకటేశ్వరరావు, మండపాకఅప్పన్నదొర, కొత్త ప్రసాద్ తదితరులు జోగా రావును పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ప్రతినిధి మే 01: (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో మే 4న నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.
గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ UG పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలన్నీ కర్నూలు నగరం లోనే ఉన్నాయన్నారు..పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1- 30 గంటల తరువాత విద్యార్థులను అనుమతించరని తెలిపారు..ప్రతి 4 కేంద్రాలకు ఒక జిల్లా అధికారిని నియమించామని, ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు.. అలాగే సెంటర్ అబ్జర్వర్ ను కూడా నియమించామన్నారు.. చీఫ్ సూపరింటెండెంట్ లకు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 BNSS సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని తహసీల్దార్లు, పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు..దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.నగరంలో అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు..ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలని, ట్రిబుల్ ఐటీ డీఎం సెంటరు కు సంబంధించి పైకి వెళ్లేందుకు బస్సులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు..పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి వసతి, తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు..జిల్లా అధికారులు సెంటర్లను



విజిట్ చేసి సౌకర్యాలన్నీ ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు..నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డి.ఎస్.పి బాబు ప్రసాద్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, నోడల్ ఆఫీసర్ (కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్) పాయల్ ప్రియదర్శిని, డీఈవో శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి 340 సి లో పెండింగ్ ఉన్న పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, ప్రతినిధి మే 01:- (రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ రహదారి 340 సి లో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్హెచ్ 340 సి పిడి ని ఆదేశించారు..గురువారం నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్హెచ్ 340 సి నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల



చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్హెచ్ 340 సి కి సంబంధించి ఎల్లమ్మ దేవాలయం, మిలిటరీ కాలనీ, గార్గేయపురం చెరువు వద్ద పనులు పెండింగ్ ఉన్నాయన్నారు..భూసేకరణ పూర్తి చేసి స్వాధీనం చేసి, నెల రోజులైనా ఎందుకు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను పిలిపించి వారితో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎన్హెచ్ 340 ఆపరేషనల్ మెయింటెనెన్స్ సెంటర్ లో నిర్వహిస్తున్న సీసీ కెమెరాల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు... జాతీయ రహదారుల్లో వాహనాల కదలికలు, ప్రమాదాలు జరిగినపుడు సీసీ కెమెరాల పనితీరు తదితర విషయాలను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో ఎన్హెచ్ 340 సి పిడి పద్మజ, ఎన్హెచ్ ఆర్ అండ్ బి ఈఈ శంకర్ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మండల తహసీల్దార్ రమేష్ బాబు, నేషనల్ హై వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం

### - పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి





**కల్లూరుబీ ప్రతినిధి మే01 రిపబ్లిక్ న్యూస్:**కల్లూరు అర్బన్ ప్రాంతంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి అన్నారు. గురువారం 37వ వార్డు ఆదిత్య నగర్ నందు రూ.49.90 లక్షలతో సిసి రహదారి, 34వ వార్డు గీత నగర్ నందు రూ.9.90 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ యస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు అర్బన్ పరిధిలో రూ.8 కోట్ల విలువ గల అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మౌలిక సదుపాయాలు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ క్రిష్ణలత, ట్రైనీ ఏఈ నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

### -నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు





**కర్నూ లు ప్రతినిధి మే 1 (రిపబ్లిక్ న్యూస్)**దనగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అవి లోపిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత అని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం ఆయన కొత్తపేటలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలను పరిశీలించారు. అంతకన్నా ముందు ఓల్డ్ కంట్రోల్ రూమ్, పెద్దపడఖాన, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మొత్తం రూ.44.47 కోట్లతో 330 రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అందులో కొన్ని పూర్తికాగా, మిగిలినవి వివిధ దశలో ఉన్నాయన్నారు. ఈ పనులన్నీ పక్కా నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి పాల్గొన్నారు.

## రాఘవేంద్రుని సన్నిధి లో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప



**మంత్రాలయం ప్రతినిధి మే 1 (రిపబ్లిక్ న్యూస్)**
మంత్రాలయం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ని దర్శించుకునేందుకు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యద్యూరప్ప, శివమొగ్గ లోక్‌సభ పార్లమెంటు సభ్యుడు రాఘవేంద్ర కుటుంబ సభ్యులతో కలిసి గురువారం వచ్చారు. వీరికి మఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరి కి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్ర తీర్థులు శాలువ కప్పి మెమెంటో తో ఆశీర్వదించారు. వీరి వెంట మఠం అధికారులు ఉన్నారు.

# మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి

**కర్నూలు ప్రతినిధి మే 1(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులైన జి. కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ఈ రోజు అనగా 01-05-2025 ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాలను న్యాయ సేవ సదన్ నందు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం %చీూూూూ% (అసంఘటిత రంగంలో కార్మికులకు న్యాయ సేవలు) పథకం, 2015 మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాలను గురించి అవగాహన కల్పించి, వీటివల్ల మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. కార్మిక చట్టాలను గురించి అవగాహన కల్పించారు.




అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివరావు గారు మాట్లాడుతూ కార్మికులందరూ ఈ-శ్రమ్ కార్డులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వివిధ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపాడురు. ఈ కార్డు పొందిన ప్రతి కార్మికుడికి ఒక



సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ/ అంగవైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శ్రీలక్ష్మి, కేశన్న, ప్రసాద్, దుకాణ కార్మికులు, ఆటో, హమాలీ, బిల్డింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పులకుర్తి గ్రామంలో జరిగిన

# హత్య కేసులో 8 మంది ముద్దాయిలు అరెస్టు.

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)
1) .ముద్దాయి పేరు
బోయ మునీస్వామి, వయస్సు 31 సం.,లు తండ్రి పెద్ద బజారి, ఇంటి నంబర్ 4/298, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా
2) .బోయ శివ ఏ శివ రాముడు , వయస్సు 22 సం.,లు తండ్రి పెద్ద బజారి, ఇంటి నంబర్ 4/298, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా.
3) బోయ పెద్ద బజారి, వయస్సు 56 సం.,లు తండ్రి లేట్ చిన్న బోడేన్న ఇంటి నంబర్ 4/298, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా.
4) బోయ రాకేష్, వయస్సు 24 సంవత్సరములు, తండ్రి పేరు బోయ రంగన్న, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా.
5) బోయ సురేశ్, వయస్సు 26 సం.,లు తండ్రి హనుమంతు, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము.
6) కల్లపరి నాయుడు, వయస్సు 25 సం.,లు తందిర్ సోమప్ప, కల్లపరి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా.
7) బోయ నాగరాజు, వయస్సు 22 సంవత్సరములు, తండ్రి పేరు బోయ కనిగిరి ఏ కాటిగాడు, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా,
8) బోయ బంగి తిమ్మప్ప, వయస్సు 30 సంవత్సరములు, తండ్రి పేరు బోయ సోడల రంగన్న, పులకుర్తి గ్రామము, కోడుమూర్ మండలము, కర్నూల్ జిల్లా
క్రైమ్ నెంబర్ మరియు పోలీస్ స్టేషన్
%Cr.No. 81/2025 U/s 103 (1), 115 (2), 118 (1), 351 (2) r/w Sec 3 (5) BNS of Kodumur P.S.
%అరెస్ట్ చేసిన తేదీ సమయము
1.05.2025 వ తేదీన మధ్యాహ్నం 1.45 గంటలకు
అరెస్టు చేసిన స్థలము
కోడుమూరు మండలము పులకుర్తి గ్రామ ఊరి బయట గూడూరు రోడ్డు లోని స్వచ్ఛభారత్ షెడ్డు వద్ద
అరెస్టు చేసిన అధికారులు
చిరంజీవి సి.ఐ ఒఫ్ పోలీసు, కోడుమూర్ పి.ఎస్.
పై తెలిపిన ముద్దాయిలలో మొదటి ముద్దాయి బోయ మునిస్వామి మరియు ఫిర్యాది బోయ



నడిపి రంగడు యొక్క మేనల్లుడు సురేష్ కు మధ్య గత ఒక సంవత్సరము నుంచి ఒక అమ్మాయి విషయంలో మరియు చిల్లర గలాటాల విషయంలో మనస్పర్థలు ఉండి, ఒకరిని చూసి మరొకరు రెచ్చగొట్టుకుంటూ చూసుకుందాం అంటే చూసుకుందాం అంటూ ఉండి, ఇప్పటికి సుమారు రెండు నెలల క్రిందట అదే గ్రామమునకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనగా బోయ దస్తగిరి మరియు బోయ నరసింహుడు ఇద్దరు గంజాహళ్లి తిరుణాలలో గలాటాపడిన విషయంలో ఫిర్యాది మరియు సురేశ్ లు ఇద్దరు నరసింహులు అనే వానికి సపోర్ట్ చేయగా, ముద్దాయి మునిస్వామి దస్తగిరికి సపోర్టుగా ఉండి, ఇరువర్గాల వారు పంచాయతీ పెట్టుకుని సదరు పంచాయతీలో ఫిర్యాది మరియు సురేష్ ఇద్దరు ముద్దాయి మునుస్వామిని దొంగతనం చేసేవాడు అని దొంగ నా కొడుకు అని నీ మీద చాలా కేసులు ఉన్నాయి అని అందరి ముందు అవమానపరిచినందున, అందుకు మునుస్వామి ఫిర్యాది బోయ నడిపి రంగడు మరియు సురేష్ పైన కక్ష కట్టి వారిని చంపాలనే ఉద్దేశ్యంతో 26.04.2025 వ తేదీన రాత్రి 12 గంటలకు మునిస్వామి మరియు అతని స్నేహితుడు మహేశ్ లు మద్యము సేవించి సురేష్ ట్రాక్టర్ డ్రైవర్ సోమేశ్ వద్దకు వెళ్లి సురేష్ ఎక్కడున్నాడో చూపిస్తూ రా వాణ్ని చంపాలని అని చెప్పగా అందుకు అతడు నిరాకరించినందున అతన్ని కొట్టినాడు.
ఆ విషయములో సోమేశ్ ఉదయము చనిపోయిన నడిపి రంగడుకు, సురేష్ కు చెప్పగా వారు మునుస్వామిని దండించినారు, ఆ విషయములో పంచాయితీ పెట్టుకుందాము రమణయ్య కల్లం దొడ్డి లోకి రమ్మని చెప్పగా, మునుస్వామి ఫోన్ చేసి ఎంతకు రానందున మధ్యాహ్నం రెండు గంటలకు చనిపోయిన బోయ రంగడు మొదటి ముద్దాయి మునుస్వామి కి ఫోన్ చేసి రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందున అతడు అప్పటికే పథకము ప్రకారము పై తెలిపిన ముద్దాయిలు, చిన్నమారివీడుకు చెందిన కొందరు, యెమ్మిగనూర్ కు చెందిన మరి కొందరు పులకుర్తి గ్రామంలోని గూడూరు బస్ స్టాప్ వద్ద నడిపి రంగడు, సురేష్ లపైన నాటు కట్టెలతో, రాడ్లతో దాడి చేయగా ఆ దాడిలో నడిపి రంగడు తీవ్రముగా గాయపడి, 28.04.2025వ తేదీన తెల్లవారుజామున 4.15 గంటలకు కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చనిపోయినాడు. ఈ దినము అనగా 01.05.2025 వ తేదీన మధ్యాహ్నం 1:45 గంటలకు పై తెలిపిన ముద్దాయిలను %Kodumur C.I% ఎస్.చిరంజీవి కోడుమూర్ ఎస్.ఐ %D.Y%. స్వామి గూడూరు ఎస్.ఐ తిమ్మయ్య సిబ్బంది %ASI 2302, HCs 2749, 2794, 219, PCs 1850, 263, 2133 HGs% 127, 898 లతో పాటు అరెస్టు చేసి వారి వద్ద నుండి నాటు కట్టలు రాడ్లు మరియు మూడు మోటార్ సైకిల్ లను కేసు తదుపరి చర్య నిమిత్తము స్వాధీన పరచుకోవడం అయినది.

## కేసు లో ఉన్న ఎడ్లను అనధికారికంగా, దుర్వినియోగం చేస్తే
# గోశాల యజమానులపై కఠిన చర్యలు

**- ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**



**గుడిహత్నూర్ నందు కామధేను గోశాల యజమాని, నిర్వాహకుని పై కేసు నమోదు.**

**గోషాల యజమానులకు కోర్టు ఆధీనంలో, కేసులో ఉన్న ఎడ్లను జాగ్రత్తగా కాపాడాలి అని సూచన.**

**ఆదిలాబాద్ జిల్లా మే 01 (రిపబ్లిక్ న్యూస్):-**
క్రైమ్ నెంబర్ 51 /25 చెందిన కేసులో 15 ఎడ్లను కామదేను గోశాలకు పంపగా, కామదేను గోశాల గోశాల యజమాని ఆర్యన్, నిర్వాహకుడు రాజు అందులోని 11 ఎడ్లను ఇతరులకు అనధికారికంగా, దుర్వినియోగం చేసి ఇవ్వడం జరిగిందని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఈ విషయంపై గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ నందు సుమోటో గా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఎ1 ఆర్యన్ మరియు ఎ2 రాజు పై క్రైమ్ నెంబర్ 80/25 తో అండర్ సెక్షన్ 316(3), 314 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గోశాల యజమానులకు పలు సూచనలు చేస్తూ కోర్టు ద్వారా కానీ, కేసు నమోదు ద్వారా గోశాలలో తాత్కాలికంగా ఉంచిన ఎడ్లను అమ్మడం గానీ, ఇతర రైతులకు కిరాయికి గాని ఇవ్వడం చేయరాదని, వాటిని దుర్వినియోగం చేసుకోకుండా ఉండాలని సూచించారు. దుర్వినియోగం చేసిన, ఇతర చట్ర వ్యతిరేక పనులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# గంజాయి పై ఉక్కు పాదం.

**గంజాయి ని ఆదిలాబాద్ జిల్లాలో కనుమరుగు చేస్తాం**

**మార్చి 10 నుండి ఇప్పటివరకు 34 కేసులు నమోదు.**

**12 కిలోల డ్రై గంజాయి, 181 గంజాయి మొక్కలు స్వాధీనం.**

**56 మంది నిందితుల అరెస్ట్.**

**జిల్లా లో %ఖాణదీ-చీూదీ% ద్వారా గంజాయి పై ఫోకస్.**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**ఎలాంటి సమాచారం అయినా 8712659973 అందించవచ్చు.**



**ఆదిలాబాద్ జిల్లా మే 01 రిపబ్లిక్ న్యూస్:-**
జిల్లా ప్రజలకు మాదకద్రవ్యాలు మరియు గంజాయి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి ని పూర్తిగా నిర్మూలించేవరకు జిల్లా పోలీసు యంత్రాంగం తగిన చర్యలను చేపడుతుందని తెలిపారు.జిల్లాలో గంజాయి వర్తక దారులను, పండించే వారిని, వినియోగదారులను గంజాయి పై ఉక్కు పాదం వేసి అణచివేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువత కు మారుమూల గ్రామాలలోని ప్రజలకు గంజాయి పై అవగాహన కల్పించి మరియు వాటి వల్ల కలిగే అనర్ధాలను తెలియజేసి చైతన్యపరచడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించి వాటిని ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి సౌకర్యాలను రాకుండా జిల్లా పాలనా యంత్రాంగానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. గంజాయి వర్తకులు వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, గంజాయి సరఫరాదారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పు చేసిన ప్రతి ఒక్కరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. గత నెల పదవ తారీకు నుండి ఇప్పటివరకు జిల్లాలో 34 గంజాయి కేసులు నమోదయ్యాయి, అందులో 56 మంది నిందితులను అదుపులోకి తీసుకొని కటకటాల కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో 12 కిలోల డ్రై గాంజా మరియు 181 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ బహిరంగ మార్కెట్లో రూ 23,21,550/- ఉంటుందని తెలిపారు. అందరి సమిష్టి కృషితో ఎట్టి పరిస్థితుల్లోనూ గాంజాయ్ జిల్లాలో కనబడకుండా చేస్తాం అన్నారు. ఇప్పటివరకు జిల్లా నందు గంజాయి సాగు చేస్తూ నమోదైన నాలుగు కేసులలో నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో %ాణదీ-చీూదీ% (ఆదిలాబాద్ నార్కోటిక్ బ్యూరో) మొదలై చురుకుగా విధులు నిర్వర్తిస్తుందని, గంజాయిని పండించే వారిని వర్తకలను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా గంజాయి పై మాదక ద్రవ్యాల పై ఎలాంటి సమాచారం అయినా 8712659973 నంబర్కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## కుల గణన నిర్ణయం.. ఇది కాంగ్రెస్ విజయం

**మాజీ ఎంపీ సోయం బాపూరావు**



**ఆదిలాబాద్ జిల్లా మే 01 (రిపబ్లిక్ న్యూస్):-**
దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తలొగ్గిందని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. ఈ మేరకు గురువారం మీడియాకు మాజీ ఎంపీ సోయం బాపూరావు ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సామాజిక ఆర్థిక, కుల సర్వే నిర్వహించడం జరిగిందని ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగణన ఆధారంగా సామాజిక వర్గాలకు రిజర్వేషన్లతో పాటు వారి హక్కులను కాపాడాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య ఉద్యమంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయంగా సోయం బాపూరావు పేర్కొన్నారు.

# కగార్ ఆపరేషన్ ను వేంటనే నిలిపి వేయాలి

**నక్సలైట్ లతో శాంతి చర్చలు జరపాలి -ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి**



**ఆదిలాబాద్ జిల్లా మే 01 (రిపబ్లిక్ న్యూస్):-**
అదిలాబాద్ జిల్లా ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా కమిటీ సమావేశం గుడి హత్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి పాల్గొని మాట్లాడుతూ ముందుగా మే డే యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఆ తర్వాత కగార్ ఆపరేషన్ లో భాగంగా చత్తిష్ ఘడ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో గల కగర్ ప్రదేశంలో అమాయక ఆదివాసులను నక్సలైట్ పేరుతో హతమార్చడం చాలా బాధాకరమైన విషయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారితో శాంతి చర్చలు జరిపి సమస్య పరిష్కారమయ్యే దిశగా అడుగులు వేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి అన్నారు. అక్కడ ఉన్న ఆదివాసీల సంపద వనరులను దోచుకోవడానికే కేంద్ర ప్రభుత్వం ఈ రకమైన చర్యలకు పలుపాడుతుందని ఆయన వాపోయారు. అక్కడ ప్రాంత ఆదివాసులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అభివృద్ధి చేందే విధంగా ప్రభుత్వాలు దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన గుడిహత్నూర్ మండల కార్యదర్శి ఉయిక శ్యాంరావు, మండల నాయకులు పెందోర్ గోవింద్, సలాం జాకు, జిల్లాలోని వివిధ మండలల ఆదివాసీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అదృష్టం ఎంటె దురదృష్టం

**పది రోజుల క్రితం మరణం.. పదవ ఫలితాల్లో స్కూల్ ఫస్ట్..**



**రాజన్న సిరిసిల్ల మే 1రిపబ్లిక్ న్యూస్ :** బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగచైతన్య (15) అనే బాలిక పరీక్ష ఫలితాలు వెలువడక ముందే మరణించింది. నాగచైతన్య అదే గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్లో చదువుతుంది.ఏప్రిల్ 17న అనారోగ్యంతో మరణించింది. బుధవారం విడుదలైన తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో 510 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచింది.ఈ విషయం తెలుసుకుని బాలిక తల్లిదండ్రులు,చుట్టుపక్కల వారు, సహ విద్యార్థులు కన్నీటిపర్యంతం అయ్యారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభని వెలికితీస్తా

**- ఇంపాక్ట్ ట్రైనర్ సతీష్ వైద్య**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 0 1 ( రిపబ్లిక్ న్యూస్)**
ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి (ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు ) మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్ లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్ , అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు అలాగే వారికి కావలసిన స్కిల్స్ నేర్పిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్య తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను,అది గురు టీం ఆది నారాయణరెడ్డి ,రాజేశ్వరి వద్దమని నేషనల్ ట్రెజరర్,చక్రి ప్రో రీజినల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని , మెంటర్స్ బాలమణి ,జయమ్మ అలాగే నాకు ఇంపాక్ట్ ట్రైనింగ్ లో సహాయ సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పిఠాపురం, మల్లం గ్రామంలో మరణించిన విద్యుత్ కార్మికుడు సురేష్ కి నివాళులు అర్పించిన చిత్తూర్ అంబేద్కర్ యువజన సంగం నాయకులు బుల్లెట్ బాబు





**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 1మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు మే డే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ యువజన సంగం నాయకులు బుల్లెట్ బాబు రిపబ్లిక్ మీడియాతో మాట్లాడుతూ, పిఠాపురం మండలంలోని మల్లం గ్రామంలో విద్యుత్ పని చేస్తూ మరణించిన సురేష్ కి నిరాకరించబడ్డ సహకారం , ప్రశ్నించిన మాల గ్రామం పై అగ్రవర్ణాల వారు అనుసరించిన సాంఘిక బహిష్కరణ ని గమనిస్తుంటే , ఈనాటికి భారత్ దేశంలో కొనసాగుతున్న కార్మిక వర్గంలోని కుల విభజన వివక్షని సూచించే విధముగా వున్నది అన్నారు, ఈ అక్రమాన్ని దళిత నాయకులు అందరూ ప్రశ్నించాలంటూ ఆశిస్తూ , సుప్రీం కోర్టులో అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన, రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియ (భీమారావు అంబేద్కర్) ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నైకెశవులు ని తాను తమ సంఘ నాయకులు అభినందిస్తున్నట్టు తెలిపారు, విద్యుత్ కార్మికుడు సురేష్ కి వారి కుటుంబానికి న్యాయం జరగాలని ఆసిస్తూ కార్మికుడు సురేష్ కి నివాళు లు అర్పించారు!

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**- శిబిరాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 0 1( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. (డివైఎస్ఓ) డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గుండాటి గోపిక మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ, గ్రామంలోని విద్యార్థులు మంచి శిక్షణ తీసుకొని రానున్న రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభను కనబరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి, మారంపల్లి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య, అథ్లెటిక్స్ కోచ్ బైకని శివమణి, సబ్బు సంతోష్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల కొమురయ్య యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో 3.5కిలోల బంగారం స్వాధీనం

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం భారీగా అక్రమ బంగారం పట్టుబడింది. దుబాయ్ నుండి మస్కట్ మీదుగా హైదరాబాద్- శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుని వద్ద 3.5 కిలోల 30 బంగారం బిస్కెట్లు అధికారులు గుర్తించారు. డిఆర్ఐ, హెచ్‌జడ్‌యు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం%ూ% దుబాయ్ నుండి మస్కట్ మీదుగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఓ భారతీయుడు అక్రమంగా 30 బంగారం బిస్కెట్లు ప్యాకింగ్ చేసుకుని మూడు ప్యాంట్ జేబుల్లో దాచుకున్నాడు. బంగారాన్ని విమానాశ్రయంలోని అంతర్జాతీయ ప్యాసింజర్స్ అరైవల్ గేటు ఏరోబ్రిడ్జ్ వద్ద ఉన్న గ్రౌండ్ హ్యాండిలింగ్ సిబ్బందికి అందిస్తుండగా డిఆర్ఐ అధికారులు గుర్తించారు.అయితే నిందితుడు బంగారాన్ని మొదటగా అంతర్జాతీయ ప్యాసింజర్స్ అరైవల్ వద్ద గ్రౌండ్ హాండ్లింగ్ సిబ్బందికి చేరవేసి కస్టమ్స్ అధికారులను తప్పించుకొని బయట పార్కింగ్ వద్ద వేచి ఉన్న రెండవ గ్రౌండ్ సిబ్బందికి ఇస్తాడు. అక్కడి నుంచి ఎవరైతే దుబాయ్ నుండి బంగారాన్ని తరలించారు. తిరిగి పార్కింగ్ వద్ద తీసుకున్న వ్యక్తి ఇతనికి అందజేస్తాడు. అయితే ఈ క్రమంలో ముందుగానే పసిగట్టిన డిఆర్ఐ అధికారులు విమానాశ్రయంలోని పార్కింగ్ వద్ద బంగారాన్ని మార్చుకుంటూ ఉండగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ప్యాకింగ్ చేయబడ్డ 30 బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పట్టుబడ్డ బంగారం విలువ రూ.3,45,79,300 కోట్లు ఉంటుందని డిఆర్ఐ అధికారులు తెలిపారు.

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి..

**భూ భారతికి అనూహ్య స్పందన..**

**నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి..**

**555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి..**

**భూ సమస్యలపై 11,630 దరఖాస్తుల స్వీకరణ..**

**ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి..**

**20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

(హైదరాబాద్)మే 01 రిపబ్లిక్ న్యూస్:-

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్,ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది.

ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు,మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు.ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు.

నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను



స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు. లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969,మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి.

వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**మార్పుకు నాంది : మంత్రి పొంగులేటి**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను,బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం.

చట్టం తీసుకువస్తే సరిపోదు,ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

## రామ్ దేవ్ బాబాకు ఢిల్లీ కోర్టు మందలింపు



హమ్ దార్ద్ అఫ్జా పానీయంపై వివాదాస్పద వ్యాఖ్యలను చేస్తూ కొత్త వీడియో విడుదల చేసినందుకు యోగా గురువు బాబా రామ్ దేవ్ ను ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా మందలించింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, అలాంటి ప్రకటనలను చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో కోర్టు ధిక్కారణకు పాల్పడినట్లు ప్రకటించేందుకు కోర్టు సిద్ధమైంది. కోర్టు ఆదేశాలకు తలవొగ్గిన బాబా రామ్ దేవ్ 24 గంటల్లో సోషల్ మీడియాతో సహా అన్ని వేదికల్లోనూ, వివాదాస్పద ప్రకటనను తొలగించేందుకు అంగీకరించాడు.వెంటనే తొలగించే పని చేపట్టారని ఆయన తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించాడు.భవిష్యత్ లోనూఇలాంటి ప్రకటనలు చేయబోరని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ కేసు విచారణ సందర్భంగా రామ్ దేవ్ బాబా ఎవరి నియంత్రణలోనూ లేదని, తన సొంత ప్రపంచంలో విహరిస్తున్నాడని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. హమ్ దార్ద్ రూహ్ అఫ్జా పై షర్బత్ జిహాద్ అంటూ బాబా రామ్ దేవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూపతంజలి గులాబ్ షర్బత్ ను ప్రచారం కోసం చేసిన ఈ అభ్యంతర ప్రకటనలపై రామ్ దేవ్, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పై హమ్ దార్ద్ నేషనల్ ఫౌండేషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఏప్రిల్ 22న ఢిల్లీ హైకోర్టు రామ్ దేవ్ వ్యాఖ్యలను ఖండిస్తూ, ఇలాంటి ప్రకటనలు సమర్థించలేనివని పేర్కొన్నది. దీని తర్వాత సంబంధిత వీడియోలు, ప్రకటనలను తొలగిస్తానని రామ్ దేవ్ కోర్టుకు హామీ ఇచ్చారు. భవిష్యత్ లోనూ అలాంటి ప్రకటనలను చేయబోరని నిర్ధారిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

## ప్రధాని మోదీ అమరావతి సభకు భారీగా తరలిరండి

**: మంత్రి నాదెండ్ల పిలుపు**

అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:-

అమరావతిలో (మే 2) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా జరగనున్న సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అయినవోలు గ్రామంలోని రామాలయం సెంటర్‌లో నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర రాజధాని అమరావతిలో సుమారు రూ. 60 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, చైతన్యం కలిగిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలనే దృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం



చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని ఆయన వివరించారు. రాజధాని నిర్మాణానికి చారిత్రాత్మకంగా దాదాపు 34,000 ఎకరాల భూములను కేవలం 50 రోజుల్లో రైతులు స్వచ్ఛందంగా అందించారని, వారి నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. భూములు ఇచ్చిన 29 గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నగరాభివృద్ధికి కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పరిపాలనా అనుభవం లేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని మంత్రి నాదెండ్ల విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే విధ్వంసానికి పాల్పడి, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులను నిలిపివేయడం, రోడ్లను ధ్వంసం చేయడం, కేబుళ్లను తొలగించడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.

దేశ చరిత్రలో ఒకే రాజధానికి రెండవసారి ప్రధానమంత్రి శంకుస్థాపనకు రావడం అరుదైన ఘట్టమని, ఇది రాష్ట్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అమరావతి రైతుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పీవోకేలోకి చొరబడి కొట్టడమే కాదు..
## మనం అక్కడే కూర్చుండిపోవాలి

**: కేంద్రానికి ఒవైసీ కీలక సూచన**



పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై తీవ్రంగా స్పందించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొరబడి దాడులు చేయటం కాదని, శాశ్వతంగా అక్కడే ఉండిపోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. దాడులకు ప్రతిదాడులు చేయడం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా భారత్ అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) విషయంలో ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను ఇస్లామాబాద్ ఖాళీ చేయిస్తోందన్న వార్తల నేపథ్యంలో ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్ ఖాళీ చేస్తే, మనం వెళ్లి అక్కడ కూర్చోవాలి. అక్కడే ఉండిపోవాలి. ఈసారి చర్యలు తీసుకుంటే, ఇంట్లోకి చొరబడి అక్కడే తిష్ఠ వేయాలి. అంతటితో ముగించాలి" అని ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. కేవలం దాడులు చేసి వెనక్కి రావడం కాదని, పీవోకేలో స్థిరంగా ఉండాలని ఒవైసీ అభిప్రాయపడ్డారు.పీవోకే భారతదేశంలో అంతర్భాగమని భారత పార్లమెంట్ తీర్మానం చేసిందని ఒవైసీ గుర్తు చేశారు. "బీజేపీ నేతలు 'ఘర్ మే ఘుస్ కే మారేంగే' (ఇంట్లోకి చొరబడి కొడతాం) అంటారు. నేను 'ఘర్ మే ఘుస్ కే బైఠ్ జావో' (ఇంట్లోకి చొరబడి కూర్చోండి) అంటున్నాను. ఈ ఉగ్రవాదానికి ఇక ముగింపు పలకాలి" అని ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లతో పాటు ముంబై 26/11, పుల్వామా, ఉరి, పఠాన్‌కోట్, రియాసీ దాడులను ప్రస్తావిస్తూ, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, దీనిని ఇక ఆపాలని అన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి చెబుతున్నాయని అన్నారు.

### కెనడా ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన పంజాబీలు..
## ఎంపీలుగా 22 మంది ఘన విజయం

మే 01 రిపబ్లిక్ న్యూస్:-

కెనడా రాజకీయ చరిత్రలో 2025 ఫెడరల్ ఎన్నికలు ఒక కీలక ఘట్టాన్ని ఆవిష్కరించాయి. ఈ ఎన్నికల్లో మున్నెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 22 మంది పంజాబీ మూలాలను కలిగిన అభ్యర్థులు విజయఢంకా మోగించి ప్రతిష్టాత్మక హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికయ్యారు. ఇది కెనడా పార్లమెంటులోని మొత్తం స్థానాల్లో 6 శాతానికి పైగా కావడం గమనార్హం. ఈ ఫలితాలు కెనడా రాజకీయాలపై పంజాబీ డయాస్పోరా పెరుగుతున్న ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి.పంజాబీలు అధికంగా నివసించే బ్రాంప్టన్ నగరంలో ఎన్నికల ఫలితాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఇక్కడి ఐదు నియోజకవర్గాల్లో పంజాబీ పేర్లతో ఉన్న అభ్యర్థులు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేశారు. లిబరల్ పార్టీకి చెందిన రూబీ సహోతా బ్రాంప్టన్ నార్త్ నుంచి కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి అమన్‌దీప్ జడ్జ్‌పై గెలుపొందారు. అదేవిధంగా బ్రాంప్టన్ ఈస్ట్‌లో లిబరల్ పార్టీ నేత మణిందర్ సిద్ధూ, కన్జర్వేటివ్ పార్టీకి చెందిన బాబ్



దోసాంజ్‌ను ఓడించారు. అయితే, బ్రాంప్టన్ సౌత్‌లో ఫలితం భిన్నంగా వచ్చింది. ఇక్కడ కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి సుఖ్‌దీప్ కాంగ్, సిట్టింగ్ లిబరల్ ఎంపీ సోనియా సిద్ధూపై విజయం సాధించారు.

మాజీ ఇన్నోవేషన్ మంత్రి, లిబరల్ పార్టీకి చెందిన అనితా ఆనంద్ ఓక్విల్లే ఈస్ట్ నుంచి మరోసారి గెలుపొందారు. బర్దిష్ చగ్గర్ వాటర్లూలో విజయం సాధించారు. వీరితో పాటు అంజు దిల్లాన్, సుఖ్ ధాలివాల్, రణ్‌దీప్ సరాయ్, పరం బైన్స్ వంటి లిబరల్ నేతలు కూడా గెలిచిన వారిలో ఉన్నారు. కన్జర్వేటివ్ పార్టీ తరఫున కూడా పంజాబీ మూలాలున్న అభ్యర్థులు సత్తా చాటారు. వీరిలో జస్‌రాజ్ హల్లన్, దల్విందర్ గిల్, అమన్‌ప్రీత్ గిల్, అర్పాన్ ఖన్నా, టిమ్ ఉప్పల్, పర్మ్ గిల్, సుఖ్‌మన్ గిల్, జగ్షరణ్ సింగ్ మహల్, హర్బ్ గిల్ వంటి వారు ఉన్నారు.అయితే, ఈ ఎన్నికల్లో ప్రముఖ పంజాబీ నేత, న్యూ డెమోక్రటిక్ పార్టీ (ఎన్డీపీ) అధినేత జగ్మీత్ సింగ్‌కు ఊహించని పరాజయం ఎదురైంది. ఆయన బర్నబీ సెంట్రల్ నియోజకవర్గంలో పోటీ చేసి మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఓటమి అనంతరం ఆయన ఎన్డీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామం కెనడా రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది.

మొత్తం మీద, 2025 కెనడా ఫెడరల్ ఎన్నికల్లో పంజాబీ అభ్యర్థుల అపూర్వ విజయం, ప్రపంచంలోని అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన కెనడాలో విధాన రూపకల్పనలో భారతీయ డయాస్పోరా, ముఖ్యంగా పంజాబీ సిక్కు సమాజం యొక్క పెరుగుతున్న రాజకీయ పలుకుబడికి నిదర్శనంగా నిలుస్తోంది.

### జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..
## ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు

అమరావతి మే 01 రిపబ్లిక్ న్యూస్:-

దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి. 2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా ఉన్నాయి.ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన పన్ను మొత్తం రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే



ఇది 10.7 శాతం అధికం. అదేవిధంగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 46,913 కోట్లుగా నమోదైంది. ఈ విభాగంలో వృద్ధి 20.8 శాతంగా ఉంది.

ఇక రూ. 27,341 కోట్ల రిఫండ్లను జారీ చేసిన అనంతరం, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లలో వృద్ధి 9.1 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.

దేశంలో వివిధ పరోక్ష పన్నుల స్థానంలో 2017 జులై 1 నుంచి జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తొలి నెలలో వసూళ్లు సుమారు రూ. 92 వేల కోట్లుగా నమోదయ్యాయి. ఆరంభంలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 2018 ఏప్రిల్‌లో తొలిసారిగా జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వసూళ్ల వేగం కొంత తగ్గినా, 2022 ఏప్రిల్ నుంచి తిరిగి పుంజుకున్నాయి.అప్పటి నుంచి దాదాపు ప్రతినెలా రూ. 1.50 లక్షల కోట్ల పైనే వసూళ్లు నమోదవుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ లో తొలిసారి జీఎస్టీ వసూళ్లు రూ. 2 లక్షల కోట్ల మార్కును (రూ. 2.10 లక్షల కోట్లు) దాటగా, సరిగ్గా ఏడాది తర్వాత ఈ ఏప్రిల్ లో ఆ రికార్డును అధిగమించి రూ. 2.37 లక్షల కోట్లతో సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేయడం విశేషం.

## మాజీ కేంద్ర మంత్రి గిరిజా వ్యాస్ కన్నుమూత



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ గురువారం అహ్మదాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. గత నెల రోజులుగా ఆమె చికిత్స పొందుతున్నారు. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని నివాసంలో మార్చి 31న పూజ చేస్తూ%ొ%హారతి ఇస్తుండగా మంటలు అంటుకుని 90 గాయపడ్డారు. చికిత్స కోసం ఆమెను తర్వాత ఆసుపత్రిలో చేర్చారు. నాటి నుంచి ఆమె అహ్మదాబాద్‌లోని జైడస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయ్‌పూర్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ ప్రముకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్, గోవింద్ సింగ్, గుజరాత్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ సంతాపం తెలుపడమేకాక, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.



# ఇలాంటి వారిని సమాజంలోనికి అనుమతి ఇస్తారా? : జాన్వీ కపూర్

సమాజంలో జరుగుతున్న విషయాలపై అప్పటికప్పుడు నటి జాన్వీకపూర్ సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తారు. తాజాగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై తన ఇన్‌స్టాగ్రామ్ లో పోస్టు చేశారు. మద్యం మత్తులో ఓ మహిళ కారు నడిపి బాలిక ప్రాణాలు తీసిన ఘటనపై జాన్వీ ఘాటుగా స్పందించారు. చట్టాలను ఎందుకు గౌరవించడంలేదని, కనీసం అవగాహనం లేకుండా ఎందుకు ప్రవర్తిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ఇతరుల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వీడియో చూసిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి లోనయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలో ఎవరినైనా అనుమతి ఇస్తారా? అని మండిపడ్డారు. మద్యం కారణంగా ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, మరెంతో మంది గాయాల పాలవుతున్నారని తెలియజేశారు. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్‌లో జాన్వీ కపూర్ నటిస్తున్నారు. ఆమె నటించిన పరమ్ సుందరి విడుదలకు సిద్ధంగా ఉంది. పెద్ది సినిమాలో రామ్ చరణ్‌కు తోడుగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి అనే సినిమాలో కూడా నటిస్తున్నారు.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసింది బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# కన్నప్ప టీమ్‌కి సారీ చెప్పిన శ్రీవిష్ణు..



కన్నప్ప టీమ్‌కి టాలీవుడ్ యువ నటుడు శ్రీవిష్ణు క్షమాపణలు చెప్పారు. ఇటీవలే విడుదలైన తన కొత్త సినిమా సింగిల్ టీజర్ లో ప్రస్తుత ట్రెండ్ ని అనుసరిస్తూ శ్రీవిష్ణు చేసిన కొన్ని సంభాషణలు వివాదాస్పదం కావడంతో టీమ్ స్పందించింది. ముఖ్యంగా కన్నప్పలోని శివయ్యా డైలాగును వాడటం, వీడియో చివర్లో మంచు కురిసిపోయిందంటూ పలికిన పదాలు విష్ణుని హర్ట్ చేసినట్టుగా ఉన్నాయని వార్తలు వచ్చాయి. దానికి శ్రీవిష్ణు వీడియో రూపంలో క్షమాపణ చెప్పారు. తమకు ఎలాంటి దురుద్దేశాలు లేవని, కానీ కన్నప్ప టీమ్ హర్ట్ అయిందని తెలిసి మీ ముందుకు వచ్చామన్నారు. ఏవైతే ఇబ్బంది కలిగించాయో ఆ సీన్లను తొలగించినట్లు చెప్పారు. అలాగే సినిమాలో కూడా వాటిని తీసేయడం జరుగుతుందని చెప్పి, ఈ వివాదానికి శ్రీవిష్ణు శుభం పలికారు. ప్రధానంగా ఈ చిత్రంలో సోషల్ మీడియా ట్రెండింగ్ టాపిక్స్, వేరే హీరోల చిత్రాల్లోని పలు సీన్స్‌ను రిఫరెన్స్‌గా తీసుకున్నట్లు ఈ సందర్భంగా హీరో వెల్లడించారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే తమను క్షమించాలని కోరారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటామన్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో దిగ్గజ లెజెండ్స్

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం %-%వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే 1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భారతీయ చలన చిత్ర దిగ్గజాలు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైనసన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా గురువారం వేవ్స్ వేడుక జరుగుతున్న సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫొటొలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫొటోలని మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.

# హిట్ యూనివర్స్‌లోకి కార్తీ..?



శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్' సినిమాల యూనివర్స్‌కి తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ ఉంది. ఈ యూనివర్స్‌లో గతంలో వచ్చిన రెండు భాగాలు సూపర్ హిట్ కాగా.. గురువారం విడుదలైన హిట్-3 కూడా మంచి సక్సెస్ టాక్‌ని సంపాదించుకుంది. తొలి భాగంలో విశ్వక్‌సేన్, రెండో భాగంలో అడవి శేష్, మూడో భాగంలో నాని హీరోలుగా నటించారు. వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై నాని ఈ సినిమాలను నిర్మిస్తున్నారు. అయితే ఇప్పుడు 'హిట్-4' గురించి ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. ఎప్పటి నుంచో హిట్ ఫ్రాంచైజీలో కార్తీ హీరోగా నటిస్తారని టాక్ వస్తోంది. ఇప్పుడు ఈ వార్తలకు ఓ విషయం మరింత బలాన్ని అందించింది. హిట్-3 సినిమా క్లైమాక్స్‌లో కార్తీ రత్నవేల్ పాండియన్ అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని గురజాడ చెప్పిన కవిత్వాన్ని చెబుతూ.. తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చారు. దీంతో హిట్-4లో కార్తీనే హీరోగా రాబోతున్నారని అభిమానులు బలంగా ఫిక్స్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి?

లవర్ బోయ్ నితిన్ చేసిన రాబిన్ హుడ్ సినిమా ఎన్నో అంచనాలతో వచ్చింది. వెంకీ కుడుముల మీద ఉన్న నమ్మకంతో నితిన్ ఈ మూవీ చేశాడు. ఆల్రెడీ ఈ ఇద్దరు కలిసి ఇదివరకు భీష్మ సినిమా చేసి హిట్ కొట్టారు. మరోసారి ఆ హిట్ సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అనుకోగా అది కాస్త నిరాశ మిగిల్చింది. నితిన్ రాబిన్ హుడ్ రిజల్ట్ తో చాలా డిజప్పాయింట్ అయ్యాడు. ఇక నెక్స్ట్ చేయబోతున్న సినిమాల మీద పూర్తి ఫోకస్ చేస్తున్నాడు. నితిన్ నెక్స్ట్ సినిమా తమ్ముడు. వేణు శ్రీరామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. దిల్ రాజు కాంపౌండ్ అది కూడా వేణు శ్రీరామ్ డైరెక్షన్ అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టే లెక్క. అదీగాక ఈ సినిమా సిస్టర్ సెంటిమెంట్ తో వస్తుంది. ఒకప్పటి హీరోయిన్ లయ ఆఫ్టర్ లాంగ్ టైం మళ్లీ రీ ఎంట్రీ ఇస్తుంది. సో లయ ఫ్యాన్స్ కూడా ఈ సినిమా చూసే ఛాన్స్ ఉంటుంది. తమ్ముడు సినిమాలో సెంటిమెంట్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు సూపర్ అనిపించేస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత నితిన్ ఎల్లమ్మ సినిమా చేస్తున్నాడు. ఎల్లమ్మ సినిమాను బలగం ఫేమ్ వేణు యెల్దండి డైరెక్ట్ చేస్తున్నాడు. బలగం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఎల్లమ్మ అంటూ మరో అద్భుతమైన కథతో వస్తున్నాడు. ఈ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ఉందని టాక్. ఐతే ఈ సినిమాలో బలగం సెంటిమెంట్ ని కొనసాగించేలా అందులో లీడ్ రోల్ చేసిన ప్రియదర్శిని కూడా ఎల్లమ్మలో పెడుతున్నాడని టాక్. నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడని తెలుస్తుంది. అది సినిమాను టర్న్ చేసే పాత్ర అని టాక్. ఆల్రెడీ నితిన్ కూడా ఎల్లమ్మ కథ అద్భుతంగా వచ్చిందని. అందులో తాను ఎంత గొప్పగా నటిస్తే అంత పేరు వస్తుందని చెప్పుకొచ్చాడు. వేణు కూడా ఎల్లమ్మ సినిమాను అంచనాలను మించి తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు. ఎల్లమ్మ టైటిల్ రోల్ లో మహానటి కీర్తి సురేష్ ని సెలెక్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాతో మరోసారి వేణు తన డైరెక్షన్ మ్యాజిక్ చేయాలని చూస్తున్నాడు. మే చివర్లో సెట్స్ మీదకు వెళ్తున్న ఈ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది.



# బేడ బుడగ జంగాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు..





**కర్నూలు, ప్రతినిధి మే 01(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఎక్కువ మార్కులు పొందిన బేడ బుడగ జంగాల విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డీఈవో శ్యామల్ పాల్ పాల్గొన్నారు. ఏది సాధించాలన్న అది విద్యార్థి దశతోనే సాధ్యమని, లక్ష్యం పెట్టుకుని ముందు చదువులు ఎన్నుకోవాలని డిఈఓ విద్యార్థులను ఉద్దేశించి సూచించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పుటి మనోహర్ మాట్లాడుతూ.. బుడగ జంగం సర్టిఫికెట్స్ రాలేకపోతున్నాయని నిరాశ చెందకుండా, ఇకనుండి కూడా ఉన్నంత చదువులలో ఇప్పటికన్నా ఎక్కువ మార్కులు సాధిస్తూ ముందుకు సాగాలని, కూటమి ప్రభుత్వం తీర్మానం చేసిన పంపించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి త్వరలో మనకు రిజర్వేషన్ హక్కుల పరంగా న్యాయం జరగబోతుందని, గత వారి యొక్క జీవితాల కన్నా మీ జీవితాలు మెరుగుపడతారని తెలియజేశారు. తాటికొండ నారాయణ జాతీయ అధ్యక్షులు, కొండపల్లి గోకారి, సిరివటి రంగస్వామి, బాదిగ సుంకన్న, పెళ్లూరి కృష్ణవేణిమ్మ, రేవల్లి వరలక్ష్మి, శిరీషాల జమ్మన్న,ఏకనాథం, సిరువాటి గిరిధర్, శ్రీకాంత్, మొదలగు వారు పాల్గొన్నారు.



బండి ఆత్మకూరులో కార్మిక దినోత్సవం పాల్గొన్నా కార్మికులు

# ఘనంగా మే డే

**బండి ఆత్మకూరు, మే 01, (రిపబ్లిక్ న్యూస్): -** బండి ఆత్మకూరు మండలంలో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని పార్నపల్లె, బండి ఆత్మకూరు, ఏ.కోడూరు గ్రామాల్లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా మేడే నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో కార్మిక జెండాను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, సిఐటియు నాయకులు రాజు, ఆనందమ్మ ,సువర్ణమ్మ, సరిత, సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రుడులు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మికులు పోరాడి తమ రక్తాన్ని చిందించి హక్కులను సాధించుకున్న రోజు అని వారి పోరాట స్ఫూర్తినీ కొనియాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబిస్తూ కార్మికులను శ్రామికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను తెచ్చిందని ధ్వజమెత్తారు. వీటికి వ్యతిరేకంగా మే 20 తేది జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాయకుడు నాగరాజు, భవన నిర్మాణ కార్మిక నాయకుడు అయూబ్ చాందు భాష, ఎమ్మార్పీఎస్ నాయకుడు వెంకటసుబ్బన్న, డివైఎఫ్ఐ నాయకులు మనోహర్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు చరిత, రామేశ్వరమ్మ, సునీత,మీసేవ నిర్వాహకుడు మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణి చేసిన టీవీ టెక్నీషియన్స్ సభ్యులు




**నంద్యాల మే 1 (రిపబ్లిక్ న్యూస్) :**గురువారం మే డే సందర్భంగా స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు వేసవి నుండి ఉపసమానం కోసం మజ్జిగ పంపిణి చేసిన నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు. మే డే సందర్భంగా ముఖ్య అతిథిగా మంత్రి ఫరూక్ ని ఆహ్వానించి వేసవి దృష్ట్యా వివిధ పనులు మీద నంద్యాలకి వచ్చే ప్రజలకు సూర్యుడి నుండి ఉపసమానం కోసం మజ్జిగ పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శివ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలగా రాష్ట్ర యూనియన్ ఆదేశాలు మేర మజ్జిగ పంపిణి నిర్వహించడం జరిగింది అన్నారు అలాగే ప్రభుత్వంనికి మారుతున్న టెక్నాలజీ అనుకూలంగా ప్రత్యేక శిక్షణ తరగతులు మా టీవీ టెక్నీషియన్లకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, నంద్యాల యూనియన్ అధ్యక్షులు జయపాల్,ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, కార్యదర్శి శివ యాదవ్, కోశాధికారి వీర రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎల్లా గౌడ్,కిషోర్ కుమార్,కరీముల్లా,గోకరి,రహీమ్ బేగ్ మరియు సభ్యులు పాల్గొన్నారు

# వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు



ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారులకు కొంత ఊరటనిచ్చాయి. హెూటళ్లు, రెస్టారెంట్లు వంటి వ్యాపారాల్లో వినియోగించే 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాయి. అదే సమయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను కూడా సవరించాయి. అయితే, ఇళ్లలో వాడే గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎటువంటి మార్పు చేయలేదు.
అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో కదలికలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. తాజా సవరణ ప్రకారం, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఒక్కో ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ. 14.50 మేర ధర తగ్గింది. ఈ తగ్గింపుతో హెూటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థల నిర్వహణ వ్యయం స్వల్పంగా తగ్గనుంది.
కాగా, సాధారణ ప్రజలు ఇళ్లలో వినియోగించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధర యథాతథంగా కొనసాగుతుందని కంపెనీలు స్పష్టం చేశాయి. విమానయాన రంగానికి కూడా చమురు కంపెనీలు సానుకూల వార్తను అందించాయి. విమానాల్లో ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలను కూడా తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధరపై 4.4 శాతం కోత విధించాయి. దీనివల్ల కిలోలీటర్‌కు రూ. 3,954 మేర ధర తగ్గింది. తాజా తగ్గింపుతో ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర రూ. 85,486.80కి చేరింది. ఏటీఎఫ్ ధరలు తగ్గడం ఇది వరుసగా రెండో నెల కావడం గమనార్హం. గత నెలలో, అంటే ఏప్రిల్ 1న కూడా చమురు కంపెనీలు ఏటీఎఫ్ ధరలను కిలోలీటర్‌పై 6.15 శాతం (రూ. 5,870) మేర తగ్గించాయి. వరుసగా రెండు నెలల పాటు ధరలు తగ్గడంతో విమానయాన సంస్థలకు కొంతమేర నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉంది.

## హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలకు
# యావజ్జీవ కారాగరశిక్ష
## పాత కక్షలు మనసులో పెట్టుకొని హత్య

నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



నంద్యాల క్రైం, మే 1, (రిపబ్లిక్ న్యూస్): డోన్ మండలంలోనికి చెందిన కౌలుట్ల అను వ్యక్తిపై పాత కక్షలు మనసులో పెట్టుకొని ముద్దాయిలు 15.05.2016వ తేది రైల్వే స్టేషన్ సమీపములో గల మురికి కాలువ వద్ద బోయ గుడిమిరరాళ్ల కౌలుట్ల తల పై బండ రాయితో విచక్షణ రహితముగా కొట్టి చంపి కాలువలో పడవేశారు. పోతి కుమారుడు అయిన బోయ గుడిమిరాళ్ళ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం అయినది.

**చాక చక్యంగా దర్యాప్తు చేసిన డోన్ టౌన్ పోలీసులు**

విచారణలో సాక్షులను కర్నూలు జిల్లా కోర్టు నందు హాజరుపరుచగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి విచారణ చేయడం జరిగింది. గురువారం విచారణలో నేరం రుజువు కావడంతో పై ఇద్దరు ముద్దాయిలకు యావజ్జీవ శిక్ష విధించడం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నిరంతర పర్యవేక్షణలో డోన్ డీఎస్పీ శ్రీనివాసులు సూచనలతో పై హత్య కేసులో దర్యాప్తులోనూ, సాక్షాలు సేకరించడంలోనూ, సాక్షులను కోర్టు నందు హాజరు పరచడంలో కృషిచేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. నేరస్థుల గుండెల్లో గుబులు

నేరం చేసేవారు ఎంతటి వారు అయిన ఉపేక్షించకుండా ప్రత్యేక నిఘా, శాస్త్ర సాంకేతికతతో దర్యాప్తు చేసి శిక్షలు పడేలా నంద్యాల జిల్లా పోలీసులు చర్యలు తీసుకోవడంతో ప్రజలలో చట్టం పై, పోలీసులపై గౌరవం పెరగడం, నేరస్థులు గుండెల్లో గుబులు పుట్టించడంలో పోలీసులు సఫలం అయ్యారని ప్రజలు పేర్కొనడం విశేషం.

# మేడే సందర్భంగా ఉచిత సర్జికల్ క్యాంపు...
## డాక్టర్. ఎస్. జవాద్ హుస్సేన్.

**కర్నూలుప్రతినిధి మే 01 (రిపబ్లిక్ న్యూస్)**




కర్నూలు లోని ఎస్.జే. ఆసుపత్రిలో పేషంట్లకు కార్మిక దినోత్సవం సందర్భంగా ఉచితంగా అపరేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ మోగా సర్జికల్ క్యాంపును ఎస్.జే. ఆసుపత్రి యండి. డాక్టర్. జవాద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ2012 సంవత్సరం లో ఎస్.జే. ఆసుపత్రిని ప్రారంభించి ఎన్నో విజయవంతమైన ఆపరేషన్ లు చేశామన్నారు. మేడే సందర్భంగా పేదలకు సహయం చేయాలన్న ఉద్దేశ్యంతో గత నెలలో సామాజిక మధ్యమంలో ప్రచారం చేయగా 130 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వారికి ప్రాధన్యత క్రమంలో రోజు అపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ కార్డు ఉన్న లేకున్నా ఈఅపరేషన్లు చేశామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్ర పేషంట్లకు సైతం ఆపరేషన్ చేశామని డాక్టర్. జవాద్ హుస్సేన్ తెలిపారు. ప్రతి సంవత్సరం మేడే రోజు మోగా ఉచిత సర్జికల్ క్యాంపు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్.ఎస్. జవాద్ హుస్సేన్, డాక్టర్. ఎస్.ఆఖిబ్ హుస్సేన్ డాక్టర్. ఎస్.రాఖిబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు
# ధర్మా ఆధ్వర్యంలో పాలాభిషేకం

**కర్నూల్ ప్రతినిధి మే 01(రిపబ్లిక్ న్యూస్)**



కుల గణన జరిపించడం ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు,ధర్మ యుద్ధం చేసిన ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఎట్టకేలకు నేటితో విజయం సాధించారని, కర్నూలు జిల్లా అధ్యక్షులు- దళపతి ధర్మ కొనియాడారు. స్థానిక బిర్లా కాంపౌండ్ సమీపంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించి... ఈసారి జరిపే జన గణనతో పాటే సమగ్ర కుల గణన జరుపుతామంటూ కేంద్రమంత్రి మండలి నిర్ణయించడాన్ని హర్షిస్తూ విజయోత్సవ సభ జరిగింది. ఈ సభలో ధర్మ మాట్లాడుతూ 1931 తర్వాత ఈ దేశంలో కుల గణన జరగలేదని,బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం,అనేక దశాబ్దాలుగా జన గణనతో పాటే సమగ్ర కులగణన జరపాలని సంఘం అధ్యక్షులు కేసన నేతృత్వంలో అనేకసార్లు అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు, చట్టసభల సభ్యులకు,ప్రభుత్వ అధినేతలకు విజ్ఞాపన పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. దేశాభివృద్ధికి పట్టు గొమ్మలుగా,ఉత్పత్తి కులాలుగా, శ్రామిక వర్గంగా ఉన్న బీసీల సాధికారితకు కులగణన చేయడం అత్యంత కీలకంగా భావించి, శంకరరావు నేతృత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు-ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఇటీవల ఏప్రియల్ 27న,ఇదే అంశంపై విజయవాడలో జరిగిన మహా ర్యాలీని పోలీసులు భగ్నం చేసి,మా అధినేత శంకరరావును,వృద్ధుడనే కనికరం కూడా లేకుండా, బలవంతాన లాక్కెళ్ళి,రోడ్డుపై ఈడ్చుకుంటూ,అడ్డదిడ్డంగా పోలీసు వ్యాన్ లో విసిరేసి,పోలీసు స్టేషన్ లో నిర్బంధించి,మా అధినేతల్ని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం మా ప్రధాన డిమాండ్ ను ఆమోదించడం సంతోషదాయకమన్నారు. అంతేగాక కాంగ్రెస్ కంటే మెరుగ్గా కులగణనను నిష్పాక్షికంగా జరిపించి,ఓబీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తామంటున్న కేంద్ర మంత్రులకు ధన్యవాదాలన్నారు. మా అధినేత కేసన శంకరరావు నేతృత్వంలో సాగించిన నిరంతర పోరాటాల ఫలితంగా కేంద్రం దిగివచ్చి,కుల గణనకు సిద్ధపడడం యావత్ భారతీయ బీసీ సమాజం హర్షం తెలియజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ధర్మా,సూర్య నారాయణ, నాగార్జున గౌడ్, కళ్యాణ్, రంగ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com